క్లుప్తంగా

పరామర్శ

సంతకవిటి: మండలంలోని గోవిందపురానికి చెందిన దుప్పాడ సత్యం ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు ఆయన కుటుంబాన్ని జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు సోమవారం కలిసి, పరామర్శించారు. సత్యం మృతికి సంతాపం తెలుపుతూ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జేసీఎస్ కన్వీనర్ ఆర్.రమేష్‌నాయుడు, మోదుగులపేట సర్పంచ్ స్వామినాయుడు తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ కల్యాణమస్తు చెక్కు అందజేత

రేగిడి: మండలంలోని కందిశ గ్రామంలో గంధవరపు సౌజన్యకు మంజూరైన రూ.1 లక్ష విలువైన వైఎస్సార్ కల్యాణమస్తు చెక్కును ఏపీఎం వి.గోవిందరావు చేతులమీదుగా సోమవారం అందజేశారు. ఈ మేరకు లబ్ధిదారు సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం జగనన్నకు కృతజ్ఞతలని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత ఉత్తారవెల్లి కృష్ణంనాయుడు, మాజీ సర్పంచ్ ఉగాది నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష



ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు

సంతకవిటి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏవో, టీఏ, డీఏ, వీఏఏ, మిల్లర్లతో జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు సోమవారం సమావేశమై, ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తడిచిన ధాన్యం కూడా కొనాలని తెలిపారు. సకాలంలో మిల్లులకు ధాన్యం తరలించాలన్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన



ఈవీఎం వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో సాయిశ్రీ, సిబ్బంది

బొబ్బిలి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆర్డీవో ఎ.సాయిశ్రీ సోమవారం ప్రారంభించారు. అనంతరం పలువురు ఓటర్లకు ఈవీఎంల ద్వారా ఏ విధంగా ఓటు వేయాలో ప్రయోగాత్మకంగా వివరించారు. తహసీల్దార్లు డి.రాజేశ్వరరావు, బి.రత్నకుమార్, రఫీజాన్, ఎ.సులోచనారాణి, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బొబ్బిలి: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎ.సాయిశ్రీ అధ్యక్షతన సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో రసాయన పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో నష్ట నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడవచ్చన్న అంశాలను వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల జిల్లా పర్యవేక్షకుడు సత్యనారాయణ, ఎస్ఐ సత్యనారాయణ, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ సాంబమూర్తి పాల్గొన్నారు.

ఇడుపులపాయ టు ఇచ్ఛాపురం



ఎమ్మెల్యే శంబంగితో జయకుమార్

బొబ్బిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ప్రకాశం జిల్లాలోని నాగులుప్పలపాడుకు చెందిన కావూరి జయకుమార్ చేపట్టిన ఆటో చైతన్య యాత్ర సోమవారం బొబ్బిలి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడును స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి, ఆశీర్వాదం తీసుకున్నారు. మీలాంటి అభిమానుల ఆశీస్సులు జగనన్నకు మెండుగా ఉన్నాయని, ఆయన తప్పకుండా మళ్లీ సీఎం అవుతారని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న జగనన్న ఎప్పుడూ ముఖ్యమంత్రిగానే ఉండాలని, అందుకే తాను ఈ యాత్ర ద్వారా జనాన్ని చైతన్యం చేస్తున్నానని జయకుమార్ తెలిపారు. సెప్టెంబర్ 12న ఇడుపులపాయ నుంచి యాత్ర మొదలుపెట్టానని, ఈ నెల 21న ఇచ్ఛాపురం చేరుకోవడంతో యాత్ర ముగుస్తుందన్నారు.

రాజాం టౌన్ సీఐగా మోహనరావు

రాజాం సిటీ: రాజాం టౌన్ సీఐగా డి.మోహనరావు నియమితులయ్యారు. అనకాపల్లి పట్టణ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఈయన ఇక్కడికి బదిలీ అయినట్లు సోమవారం డీఐజీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయని పోలీసు వర్గాలు తెలిపాయి. రాజాం టౌన్ సీఐగా పనిచేసిన కె.రవికుమార్ పార్వతీపురం రూరల్ సర్కిల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు


ఘనంగా శివుని రథోత్సవం

రాజాం సిటీ: మండలంలోని పాగిరి గ్రామంలో శివుని రథోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయం నుంచి బయలుదేరిన రథాన్ని గ్రామంలోని అన్ని వీధుల్లో తిరువీధి జరపడంతో గ్రామంలో శివనామస్మరణ మార్మోగింది.

సీఎం జగన్‌తోనే అందరికీ మేలు

వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమంతో గ్రామాలు జై జగన్, జై వైఎస్సార్ సీపీ నినాదాలతో హోరెత్తుతున్నాయి. ప్రభుత్వం చేసిన మేలు వివరించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నేతలు సోమవారం ఇంటింటికీ వెళ్లి, నాలుగున్నరేళ్లుగా జగనన్న సర్కారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల పథకాల బోర్డులు, పార్టీ జెండాలు ఆవిష్కరించారు. సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకు మేలు అన్నారు. గతంలోని టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని, మేలు జరిందంటేనే వచ్చే ఎన్నికల్లో ఓటేసి, గెలిపించాలని కోరారు. ఏ ఇంటికి వెళ్లినా, ఎవరినడిగినా జగనన్నే మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటుండడం పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుండడం విశేషం.

–సాక్షి నెట్‌వర్క్.



రాజాం: బొద్దాంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



వంగర: ఎం.సీతారాంపురంలో కార్యక్రమంలో ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ సుదర్శనరావు, తదితరులు



రేగిడి: లింగాలవలసలో కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అచ్చెన్నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు జగన్మోహనరావు



బొబ్బిలి: పక్కిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ లక్ష్మీవేణుగోపాలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు అప్పలనాయుడు



రామభద్రపురం: దుప్పలపూడి సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సరస్వతి, తదితరులు



బాడంగి: వాడాడ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల బోర్డు వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు



తెర్లాం: ఉద్దవోలు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల బోర్డు వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు



సంతకవిటి: సురవరంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ షణ్ముఖరావు తదితరులు

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

బొబ్బిలి: పట్టణంలో గానీ నియోజకవర్గంలో మరెక్కడైనా గానీ తన పేరు గానీ తన కుటుంబ సభ్యుల పేర్లు గానీ చెప్పి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. ఇదే విషయమై సోమవారం మండల కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, తహసీల్దార్ డోల రాజేశ్వరరావులతో సమావేశమైన ఆయన జగనన్న కాలనీలు, వ్యక్తిగత స్థలాల్లో ఇల్లు నిర్మించుకుంటున్న వారికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని, దీనిలో తమ పేర్లు చెప్పుకుని, పలువురు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఆక్రమణలు ఎక్కడ కనిపించినా వాటిని స్వాధీనం చేసుకుని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలన్నారు.



జగనన్న కాలనీలో ఆక్రమిత ప్రదేశం వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

ఈ మేరకు బొబ్బిలి పట్టణంలోని జగనన్న కాలనీ(ఐటీఐ కాలనీ వద్ద)లో చదును చేసి, ఉంచిన ఇళ్లస్థలాలను తహసీల్దార్ స్వాధీనం చేసుకుని, ఆక్రమణదారులు శిక్షార్హులని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

పక్కాగా సోషల్ ఆడిట్

రాజాం: మండలంలో నిర్వహించనున్న సోషల్ ఆడిట్ పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవో బాసూరి శంకరరావు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి, చేపడుతున్న సోషల్ ఆడిట్‌పై సమావేశం నిర్వహించారు. సామాజిక తనిఖీల ఎస్ఆర్‌పీ ఎస్.చిన్నబ్బాయి మాట్లాడుతూ ఐదుగురు డీఆర్‌పీలతో కూడిన బృందం ఈ నెల 13వ తేదీ నుంచి మండలంలో సోషల్ ఆడిట్ చేపడుతుందన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులు, నిధుల వ్యయం పరిశీలించనున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం అధ్యక్షుడు ఎల్.రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బి.నర్సింహులు, ఈవోపీఆర్‌డీ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మార్మోగిన శివనామస్మరణ

కార్తీక సోమవారం పురస్కరించుకుని, శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని, దైవదర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచిఉన్నారు. ప్రత్యేకాభిషేకాలు, దీపారాధనలు, పూజలు చేశారు. మరోవైపు భక్తుల ఓం శివోహం, హర హరమహాదేవ, శంభో శంకర నినాదాలతో శివనామస్మరణ మార్మోగింది. వాడవాడలా జరిగిన ఈ కార్యక్రమంతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

–సాక్షి నెట్‌వర్క్.



వంగర: కోనంగిపాడులో భక్తుల ప్రత్యేక పూజలు



రేగిడి: సంకిలి శివాలయంలో భక్తుల రద్దీ



రాజాం: నారాయణేశ్వరాలయంలో దైవదర్శనానికి క్యూలైన్‌లో వేచిఉన్న భక్తులు



సంతకవిటి: శివలింగానికి అభిషేకం



వంగర: అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ప్రసాదం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



బాడంగి: ముగడ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



తెర్లాం: కొరటాం శివాలయంలో భక్తులు



రామభద్రపురం: మండల కేంద్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో భక్తులు



బొబ్బిలి: పెంట గ్రామంలో శివాలయంలో వేణుగోపాలనాయుడు పూజలు

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

● ఎమ్మెల్యే కంబాల జోగులు

వంగర: స్థానిక సంగమేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కంబాల జోగులు సోమవారం పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు సర్పంచ్ గేదెల వెంకటనాయుడు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు సాదరస్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు, ఆలయ ప్రధానార్చకులు గర్భగుడిలో ప్రత్యేకాభిషేకాలు చేసి, ఎమ్మెల్యేకు స్వామి వారి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన సంగమేశ్వరస్వామి ఆలయం అతి పురాతనమైనదని, దీన్ని అభివృద్ధి చేసుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, పార్టీ నాయకులు లావేటి రాజగోపాలనాయుడు, గేదెల రామకృష్ణ, ఉగిరి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



సంగమేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాడంగి: మండలంలోని పాల్తేరు గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన ధాన్యం బరువు, నాణ్యత, తేమశాతం పరిశీలించారు. రైతులకు నష్టం జరగకుండా సక్రమంగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, గతేదాది కన్నా ఈ ఏడాది క్వింటాకు రూ.143 అదనంగా చెల్లించడం జరుగుతోందన్నారు. దళారుల బారినపడి మోసపోవద్దని రైతులకు తెలిపారు. గోనెసంచులు తెచ్చుకుంటున్న రైతులకు ప్రభుత్వమే గోనెసంచుల డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. అన్‌లోడింగ్ చార్జీల భారం తమపై పడుతోందని రైతులు తెలుపగా, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఏవో శిరీష మాట్లాడుతూ జీపీఎస్ ట్రాక్ కలిగిన ట్రాక్టర్లనే ధాన్యం రవాణాకు వినియోగించాలని, ట్రక్‌షీటు తెగిన వెంటనే ఎఫ్‌టీవో రసీదు తప్పనిసరిగా రైతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఉడమల అప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మినాయని వెంకట నాయుడు, ఎంపీటీసీ వంగపండు జోగినాయుడు, సీఎస్‌డీటీ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

సమస్యల పరిష్కారానికి 'జగనన్నకు చెబుదాం'

తెర్లాం: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం ఎంతగానో దోహదపడుతోందని ఎంపీడీవో శంబంగి రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు వివిధ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన వినతిపత్రాలను ఆయన స్వీకరించి, పరిశీలించారు. అనంతరం సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. తెర్లాం, రంగప్పవలస రెవెన్యూ పరిధిలోని ఆర్అండ్‌బీ రోడ్డు పక్కనే తమ్మయ్యవలసకు వెళ్లే రోడ్డు ఆక్రమణకు గురైనట్లు ఓ వ్యక్తి ఫిర్యాదు చేయగా, స్పందించిన ఎంపీడీవో ఆ సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం దృష్టికి వచ్చిన సమస్యలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు.

రామభద్రపురం: జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం దృష్టికి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిసారించి, ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని ఎంపీడీవో రమామణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం ఫిర్యాదుల లాగిన్‌ను ప్రతిరోజూ ఓపెన్ చేసి, ఎవరి శాఖలకు సంబంధించిన సమస్యలను వారు తక్షణమే పరిష్కరించాలన్నారు. సూపరింటెండెంట్ అక్కారావు, తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

తెర్లాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో ఎంపీడీవో శంబంగి రామకృష్ణ సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ నెల 15వ తేదీ నుంచి జరగబోయే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తొలుత గ్రామ స్థాయి, ఆ తర్వాత మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడాంశాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఇప్పటికే మండలంలోని 21 గ్రామాల్లోని చాలామంది ఆటలు ఆడేందుకు పేర్లు కూడా నమోదు చేసుకున్నారన్నారు.

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని వార్డు సచివాలయాలకు ఆడుదాం ఆంధ్రా కిట్లు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎం.వి.నాగరాజు చేతులమీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ నెల 15వ తేదీ నుంచి జరిగే ఆటల పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 11 సచివాలయాలకు కిట్లు అందించామన్నారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: మండలంలోని పారాది సచివాలయంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల నిర్వహణకు సంబంధించి, వలంటీర్లకు సోమవారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, పీడీలు వెంకటనాయుడు, సత్యనారాయణ కలిసి వివిధ పోటీల నియమ, నిబంధనలు తెలిపారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

బొబ్బిలి: ప్రజాసంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. సోమవారం మండలంలోని కృష్ణాపురంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు అన్ని రకాలుగా బాగుండాలన్నదే ఆయన తపన అని అన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తూ దేశంలో మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఇదంతా చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇదే సంక్షేమ పాలన కావాలంటే వచ్చే ఎన్నికల్లోనూ జగనన్న ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు, జెడ్పీటీసీ ఎస్.శాంతకుమారి, జేసీఎస్ ఇన్‌చార్జ్ టి.దామోదరరావు, ఎంపీడీవో పి.రవికుమార్, సర్పంచ్ జి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

సంక్షిప్తంగా...

త్వరితగతిన నిర్మాణాలు

రాజాం: మండలంలోని ఆగూరు, కొత్తారిపురం గ్రామాల్లో ఎంపీడీవో బాసూరి శంకరరావు సోమవారం పర్యటించి, నిర్మాణ దశలోని సచివాలయ భవన నిర్మాణాలను పరిశీలించారు. త్వరితగతిన ప్రభుత్వ భవన నిర్మాణాలను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ వి.శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మహారుద్రాభిషేకం

రాజాం: స్థానిక సంత మార్కెట్‌లోని కల్యాణగౌరీ మల్లిఖార్జునస్వామి ఆలయంలోని శివలింగానికి అన్నపూర్ణేశ్వరిగా సోమవారం అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. మహారుద్రాభిషేకం అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

బాడంగి: మండల కేంద్రంలో ఎంపీడీవో, ఉపాధి హామీ సిబ్బందితో విశాఖపట్నం, విజయనగరం జిల్లాల ఎన్ఆర్ఈజీఎస్ అంబుడ్స్‌మన్ ఎ.అన్నపూర్ణ సోమవారం సమావేశమై, ఉపాధి హామీ పనుల నిర్వహణ, వేతనదారుల వేతనాలు, పనిదినాలు, జాబ్‌కార్డులపై సమీక్షించారు. అనంతరం పక్కాగా ఉపాధి పనుల నిర్వహణకు ఆమె పలు సూచనలు, సలహాలు చేశారు. సమావేశంలో ఎంపీడీవో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

తెర్లాం: బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండాలని యూత్ క్లబ్ బెజ్జిపురం స్వచ్ఛంద సేవా సంస్థ మండల కమ్యూనిటీ సోషల్ వర్కర్ చింతాడ హరీష్, పెరుమాళి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి అన్నారు. పెరుమాళి హైస్కూల్‌లో సోమవారం బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. దీంతో పాటు బాల్యవివాహాల అవగాహనపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

గిరిజనుల భూములు కాపాడాలి

బొబ్బిలి: మండలంలోని డొంగురువలసలో గిరిజనుల భూములు కాపాడాలని రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దంతులూరి వర్మ కోరారు. ఇదే విషయమై తహసీల్దార్ డోల రాజేశ్వరరావును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అక్కడి గిరిజనులు సాగుచేస్తున్న, నివాసముంటున్న పోరంబోకు, బంజరు, అటవీ భూములను కొంతమంది ఆక్రమించుకుని కంచె వేశారని, వాటిని గుర్తించి రక్షించాలన్నారు. .

నేటి నుంచి తపాలా ఉద్యోగుల సమ్మె

బాడంగి: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘ ప్రత్యేక ఆహ్వానితురాలు ఆర్.హేమలత సోమవారం తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ఎంతో కాలంగా పోరాటం చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.